ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం జిల్లా వార్తలు
8
మంగళవారం 1 ఏప్రిల్ 2025



3న జంబుగ ఐటీడీఏ నర్సరీ పండ్లతోటల వేలం

ఆసిఫాబాద్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ ఉట్నూరు పరిధిలోని కాగజ్‌నగర్ మండలం జంబుగా ఉద్యానవన నర్సరీ మామిడి పండ్ల తోటల వేలం ఈ నెల 3న నిర్వహిస్తామని ఐటీడీఏ పీవో కుష్బుగుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. జంబుగా తోటలో బంగినపల్లి, దశేరి తోతాపురి, రసాలు, హిమాయత్, లంగ్ర వంటి మామిడి హైబ్రిడ్ రకాలు ఉన్నాయని తెలిపారు. ఈ వేలం పాట 2025, 2026, 2027 పంట కాలానికి జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు రూ.10 వేల దరావత్తు సొమ్ముతో వేలంపాటలో పాల్గొనాలన్నారు. మరిన్ని వివరాలకు 8897478825, 9441020755 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు పొడిగింపు

ఆసిఫాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జ్యోతిబా పూలే బీసీ గురుకులాలకు బ్యాక్ లాగ్ 6, 7, 8, 9 తరగతుల సీట్ల కోసం ఏప్రిల్ 6 వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు జిల్లా సమన్వయకర్త శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సేవాలాల్ మహారాజ్ జెండా ఆవిష్కరణ

రెబ్బెన, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం సేవాలాల్ మహారాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంమోహన్‌రావు మాట్లాడుతూ సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, సమాజంలో అందరు సుఖశాంతులతో జీవించాలనే మంచి ఆలోచనతో జెండా ఆవిష్కరించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్, తండా పెద్దలు భీమ్లా నాయక్, రమేష్, బాబురావు, వస్రం నాయక్, దన్ను నాయక్, పల్లాస్, రవి, రవినాయక్, బిక్కు, రామారావు, గోపాల్ పాల్గొన్నారు.

'ఉపాధి' @రూ.307

- ఉపాధి హామీ కూలీలకు తీపి కబురు
- వేతనాలు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు



వాంకిడి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించింది. అన్ని రాష్ట్రాల్లోని కూలీల వేతనాలు పెంచు తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 2025-26 ఆర్థిక సంవ త్సరానికి పెరిగిన కూలీ వేతనాలు వర్తించను న్నాయి.

● రూ. 300 నుంచి రూ. 307కు...

రాష్ట్రంలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు దినసరి కూలిని 300 రూపాయల నుంచి 307రూపాయలకు పెంచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 రూపాయలు పెంచిన ప్రభుత్వం ఈ ఏడాది ఏడు రూపాయలు పెంచింది. ఈ ఏడాది ప్రభుత్వం తక్కువ పెంచడంతో కూలీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏటా మార్చి నుంచి జూన్ వరకు వ్యవసాయ పనులు తక్కువగా ఉండడంతో కూలీల సంఖ్య పెరుగుతుంది. దీనిద్వారా ఏప్రిల్‌లో పెరగనున్న దినసరి కూలితో ఆర్థికంగా లాభం చేకూరనుంది. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల్లో ఇదే కూలి ధరను వర్తింపచేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామీణ కుటుంబాల జీవనోపాధి భద్రతను మెరుగు పరచ డమే లక్ష్యంగా కేంద్రం చర్యలు చేపట్టింది. ప్రతీ గ్రామీణ కుటుంబంలోని వయోజన సభ్యులు నైపు ణ్యం లేని శారీరక శ్రమ చేయడానికి ముందుకొచ్చేలా ఏడాది పొడవునా ఒక్కొక్కరికి వంద రోజులు పని కల్పిస్తోంది.

● వడదెబ్బ బారిన పడకుండా...

వేసవిలో కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ఉండటానికి ప్రభుత్వం సులభమైన పనులను సూచి స్తోంది. పూడికతీతతో పాటు పొలాలకు మట్టి రహదా రులు, ఫారంపాండ్‌లు, గట్టుకాల్వల నిర్మాణం, పశు వులు, గొర్రెలు, మేకల షెడ్లు వంటి పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కూలీ డబ్బులు పెంచడంతో ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

● ఉత్సాహంలో కూలీలు...

కేంద్రం ప్రభుత్వం దినసరి కూలీ 307 రూపాయలకు పెంచడంతో ఉపాధికూలీలు ఉత్సాహంలో ఉన్నారు. కుమరం భీం జిల్లాలో 91,873 జాబ్‌కార్డులు ఉండగా 1,70,497 మంది కూలీలు పనిచేస్తున్నారు. వీరంతా వేసవి కాలంలో ఎక్కువ పని దినాలు పూర్తి చేస్తుంటారు. పెరిగిన కూలితో వీరికి ప్రయోజనం కలగనుంది. ఏప్రిల్ 1 నుంచి ఉపాధి పనులకు వచ్చే కూలీలకు రోజుకు ఒకరికి గరిష్టంగా 307రూపాయలకు చేరింది. ప్రారంభంలో 193 రూపాయలు కూలి ఉండగా ప్రస్తుతం 307 రూపాయలకు చేరింది. పదేళ్లలో 62.86 శాతం కూలి ధరను ప్రభుత్వం పెంచింది.

● పనులవద్ద వసతులు కరవు...

మూడేళ్లుగా వేసవి భత్యం ఎత్తివేశారు. ఏప్రిల్, మే నెలలో అధిక ఉష్ణోగ్రతలు ఉండడంతో 30 శాతం వరకు అదనపు భత్యం చెల్లించేవారు. అంతేకాకుండా కొలతల్లోనూ సడలింపు ఉండేది. వీటన్నింటితో వేసవిలో కూలీల సంఖ్య పెరుగుతుండేది. ప్రస్తుతం అదనపు భత్యంతో పాటు కొలతల్లో కూడా సడలింపు లేకపోవడంతో కూలీల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. జిల్లా ఉన్నతాధికారులు ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు కూలీల సంఖ్య పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నారు. కనీసం ప్రతీ పంచాయతీల్లో 40 మందికి తగ్గకుండా కూలీలు పనులకు వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. పనుల వద్ద వైద్యం, నీడ, తాగునీటి వసతి కల్పించాల్సి ఉండగా అధికారులు దృష్టి సారించక పోవడంతో చెట్టు నీడనే కూలీలకు ఆధారంగా మారింది. ప్రస్తుతం కూలీల సంఖ్య పెరగడమే కాకుండా వేసవి తీవ్రత పెరిగినం దున ఇబ్బంది లేకుండా వసతులు కల్పించేలా చూడాలని కూలీలు కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

- శ్రావణ్‌కుమార్, ఈజీఎస్ ఏపీవో, వాంకిడి



పనులు కావాలని అడిగిన ప్రతీ ఒక్కరికి ఉపాధి పనులు కల్పిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం రోజు కూలిని 300 రూపాయల నుంచి 307 రూపాయలకు పెంచడంతో కూలీలకు ప్రయోజనం చేకూరుతుంది. కూలీలు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి. పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు కలుగకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం వసతులు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటున్నాము.

జిల్లాలో 30 పోలీసు యాక్టు అమలు



మట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణ పరిస్థితులను కొనసాగించడానికి ఏప్రిల్ 1 నుంచి 30 వరకు జిల్లా అంతటా 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా, బహిరంగ సభలు తదితర ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించవద్దని సూచించారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసిగొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగి ఉండవద్దన్నారు. ప్రజా జనజీ వనానికి ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారి తీసే ఇబ్బందకర ప్రజా సమావేశాలు, జనసముహం లాంటివి పూర్తిగా నిషేధమని వివరించారు. లౌడ్ స్పీకర్లు, డీజేలు, ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్ద పరికరాలు నిషేధమని తెలిపారు.

ముగిసిన గన్‌గోర్ పూజలు



గన్‌గోర్ పూజలో పాల్గొన్న మహిళలు

కాగజ్‌నగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం గన్‌గర్ పూజలు ముగిశాయి. ఈ సందర్భంగా శివ పార్వతుల విగ్రహాలకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టి అనంతరం పెద్దవాగులో నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కళాకారుల సన్మానం



ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబును సన్మానిస్తున్న కళాకారులు

కాగజ్‌నగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబును సోమవారం తెలంగాణ ఉద్యమ, నిరుద్యోగ కళాకారులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలను సిర్పూరు ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకపోయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు డొంగ్రి సంతోష్, మేడి కార్తిక్, బాలభారతి స్కూల్ చైర్మన్ వసీమొద్దీన్, కార్తిక్ బన్నీ పాల్గొన్నారు.

పదవికే విరమణ...సమాజ సేవకు కాదు

- డీఆర్‌డీవో దత్తారాం



సన్మానిస్తున్న డీఆర్‌డీవో దత్తారాం, సిబ్బంది

వాంకిడి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పదవికే విరమణ అని ప్రజల సేవకు విరమణ లేదని డీఆర్‌డీవో దత్తారాం అన్నారు. వాంకిడి ఐకేపీ కార్యాలయం సీసీ చునార్‌కార్ విఠల్ పదవీవిరమణ కార్యక్రమం సోమవారం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల్లో పనిచేసిన ఉద్యోగులకు పదవీవిరణ తప్పదని అన్నారు. సీసీగా పని చేసిన విఠల్ మండలంలోనే కాకుండా ఇతర మండలాల్లోను స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. పదవీ విరమణ తరువాత ఖాళీగా ఉండకుండా ప్రజాసేవలో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఏపీడీ రామకృష్ణ, డీపీఎంలు దుర్గం అన్నాజీ, సారయ్య, యాదగిరి, ఏపీఎంలు మహేష్, శ్రీనివాస్, వివిధ మండలాల ఏపీఎంలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

'యువ వికాసం'లో అర్హులందరికీ అవకాశం

- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఆసిఫాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు చేయూత అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులందరికీ అవకాశం కల్పిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం ద్వారా వీలైనంత ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు అయిదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు ఈ పథకం ద్వారా చేయూత అందిస్తామన్నారు. తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందని వివరించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా

అర్హులైన వారు ఏప్రిల్ 14 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. రూ.50 వేల లోపు రుణాలకు 100 శాతం రాయితీ, లక్ష నుంచి రెండు లక్షల వరకు 80 శాతం, రెండు నుంచి నాలుగు లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని వివరించారు. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతా ల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షల రూపాయల లోపు ఉండాలన్నారు. అంతరం కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువశక్తి వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దినపత్రికలు, ప్రసార సాధనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా హాజరయ్యారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న విశ్వప్రసాద్‌రావు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబాపూర్ గ్రామ పంచాయతీలో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు పనులను డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, సంత్ సేవాలాల్ మహారాజ్ జగదంబ దేవి ఆలయంలో, తెలివాడలోని హనుమాన్ మందిర్‌లో సీసీ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు చరణ్, బాలేష్‌గౌడ్, మల్లేష్, ఇందులాల్, వసంత్‌రావు, దీపక్, అబాజీ, సుభాష్, సకారాం, కిషన్, మారుతి, శంకర్, రాజన్న, అరుణ్, శివప్రసాద్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



కాగజ్‌నగర్ ఈద్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు







ఆసిఫాబాద్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, పెంచికలపేటలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న హనుమాన్ మాలధారులు



కాగజ్‌నగర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎల్‌సీ దండే విఠల్



శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మండలాల్లోని పలు ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలకు పలు వురు ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపా రు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో వెళ్లే రహదారి సమీపంలో గల ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్ద ఎమ్మెల్యే కోవలక్ష్మి, మాజీ ఎమ్మె ల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నాయకులు బాలేష్‌గౌడ్, మల్లేష్, చరణ్ శుభాకాంక్షలు తెలిపారు. సీఐ రవీం దర్ ఆధ్వర్యంలో ఎస్సై ప్రశాంత్ బందోబస్తు నిర్వహిం చారు.

బెజ్జూరు(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు కుకుడ, మర్తిడి, ఎల్కపల్లి, గోల్కొండ తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.

పెంచికలపేట(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఎస్సై కొమురయ్య శుభాకాంక్షలు తెలిపారు.

చింతలమానేపల్లి(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఎస్సై నరేష్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాబాసాగర్‌లో పండగ శుభాకాంక్షలు తెలిపారు.

దహెగాం(ఆంధ్రజ్యోతి): మండలంలోని బీబ్రా, గొర్రెగుట్ట, మొట్లగూడ గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కెరమెరి(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుల్తాన్‌గూడ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందో బస్తు నిర్వహించారు.

సిర్పూర్(టి)(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కొత్త, పాత ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెండు ఈద్గాల వద్ద కౌటాల సీఐ రమేష్, ఎస్సై కమలాకర్ పోలీసు సిబ్బందితో బందో బస్తు నిర్వహించారు.

కాగజ్‌నగర్(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో పాటు ఆయా పార్టీల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని చింతగూడ, కోయవాగు గ్రామాల్లో రంజాన్ వేడుకల్లో జడ్పీ ఇన్‌చార్జి మాజీ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జి లెండుగురే శ్యాంరావు, తదితరులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో జడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్‌తో పాటు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘట నలు జరుగకుండా పట్టణ సీఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించారు.

రెబ్బెన: ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు కేంద్రప్రభు త్వం ప్రవేశ పెట్టబోయే వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా రెబ్బెనలో చేతికి నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మసీదు కమి టీ అధ్యక్షుడు జహీర్ బాబా, ప్రధాన కార్యదర్శి నాజీర్ ఉస్మాని, జాకీర్ ఉస్మానితో పాటు ముస్లింలు పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై చంద్రశేఖర్ బందోబస్తు చేపట్టారు.

వాంకిడి(ఆంధ్రజ్యోతి): వాంకిడి, గోయేగాం ఈద్గాల వద్ద ప్రత్యే క ప్రార్థనలు నిర్వహించారు.

జైనూర్(ఆంధ్రజ్యోతి): మండలంలో రంజాన్ వేడుకలు ఘనం గా జరిగాయి. సీఐ రమేష్ ముస్లింలకు శభాకాంక్షలు తెలిపారు.

సిర్పూర్(యు)(ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం రంజాన్ పండుగను ముస్లిం సోదారులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్‌గాలో సోమవారం ఉదయంనే ముస్లిం సోదారులు ప్రత్యేక నమాజ్ అదా చేశారు.అదే విధంగా ఈద్‌గాలో ప్రార్థనాలు చేసిన తరువాత రంజాన్ శుభకంక్షాలు తెలియజెశారు.అదే విధంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రవు,మాజీ సర్పంచులు ఆర్క నాగోరావు,ఆత్రం ఓంప్రకాష్,రాజెశ్వర్,కుమ్రం భీంరావులు ముస్లిం సోదారులకు శుభకంక్షాలు తెలియజెశారు.ఈ కార్యక్రమంలో శేక్ ఖాలీల్,అబ్దుల్,కరిమ్,ముక్తార్,రయిమ్ తదితరులు పాల్గొన్నారు.





దహెగాం, సిర్పూర్(యు)లో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సైలు రాజు, రామకృష్ణ

హరితహారానికి మొక్కలు సిద్ధం చేస్తున్నాం

చంద్రశేఖర్, ఈజీఎస్ ఏపీవో



ఆంధ్రజ్యోతి: మండలంలో ఎంత మంది కూలీలు పని చేస్తున్నారు?

ఏపీవో: మండలంలో ఉపాధిహామీ పథకం కింద 1300 మంది కూలీలు పని చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఉపాధిహామీ పథకం కింద ఏఏ పనులు చేపడుతున్నారు?

ఏపీవో: ఉపాధిహామీ పథకం కింద మండలంలో చిన్ననీటి కుంటలు, ఫారం పాంట్స్, ఫార్మేషన్‌రోడ్లు, సీసీటి తదితర పనులు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని నర్సరీలు ఉన్నాయి?

ఏపీవో: మండలంలో 26 నర్సరీలు ఉన్నాయి. ఇందులో మూడు లక్షల మొక్కలు పెంచుతున్నాం.

ఆంధ్రజ్యోతి: మొక్కలు ఎండి పోకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఏపీవో: మొక్కలు ఎండి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వచ్చే జూన్ మాసంలో నిర్వహించే హరిత హారానికి మొక్కలు సిద్ధం చేస్తున్నాం.

- ఆసిఫాబాద్‌రూరల్, ఆంధ్రజ్యోతి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సిర్పూర్(యు), మార్చి 31 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామకృష్ణా అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని నేట్నూర్‌లో ప్రజలకు చట్టలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల నుంచి పోన్లు వస్తే సైబర్ క్రైమ్ సెక్యూరిటీ టోల్ ఫ్రీ నంబర్ 1930లో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. గంజాయి సాగు, విక్రయించడం నేరమని తెలిపారు. బాల్య వివాహాలు, నాటు సారా, అటవీ జంతువులు, రోడ్డు భద్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12, 13, 14 తేదీల్లో కెరమెరి మండలం జోడేఘాట్‌లో నిర్వహించే తుడుందెబ్బ రాష్ట్ర మహాసభల కరపత్రాలను సోమవారం ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ మహాసభలకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పోచయ్య, విజయ్‌కుమార్, గణేష్, అజయ్, మనోజ్, వరుణ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

దండేపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్గనూర్ రామాలయ నిర్మాణానికి ఓ కుటుంబం సోమవారం విరాళం అందించింది. గోళ్ల రాజేందర్ జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు చంద్రయ్య వజ్రవ్వ, వారి కుటుంబ సభ్యులు 50,116 రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.



గోలేటి ఓపెన్ కాస్టుపై.. చిగురిస్తున్న ఆశలు

- అనుమతుల కోసం అధికారుల ప్రయత్నాలు
- చివరిదశలో స్టేజ్-1 అనుమతులు
- ఏప్రిల్‌లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారుల అంచనా

రెబ్బెన, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా గతంలో పలు భూగర్భ గనులు ఓపెన్ కాస్టులతో కళకళలాడింది. ప్రస్తుతం ఏరియాలో కైరిగూడ ఓపెన్ కాస్టు ఒక్కటి మాత్రమే నడుస్తోంది. దీంతో ఇక్కడ అధికారుల సంఖ్య, కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ప్రస్తుతం నడుస్తున్న కైరిగూడ ఓపెన్ కాస్టు జీవితం కాలం కూడ దగ్గర పడుతోంది. మరో మూడు, నాలుగేళ్లలో కైరిగూడ ఓపెన్ కాస్టు బొగ్గుతీసే పనులు పూర్తి కావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈలోగానే ఏరియాలో గోలేటి, మాదారం ఓపెన్ కాస్టులను ప్రారంభించుకోవటానికి సింగరేణి యాజమాన్యం శతవిధాల ప్రయత్నాలను కొనసాగిస్తోంది. అనుమతులు సకాలంలో అందకపోవటంతో ఆయా ఓపెన్ కాస్టుల ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. ముఖ్యంగా గోలేటి ఓపెన్ కాస్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అధికారులు ఆ దిశగా తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.

ఏరియాలో మూసివేసిన గోలేటి-1, గోలేటి-1ఎ భూగర్భ గనులతో పాటు బెల్లంపల్లి ఓసీ-2 ఎక్స్‌టెన్షన్ బ్లాక్, అబ్బాపూర్ ఓపెన్ కాస్టుల భూ భాగాన్ని కలుపుకొని గోలేటి ఓపెన్ కాస్టు ఏర్పాటు చేయాలనే ప్రణాళికలను సింగరేణి అధికారులు రూపొందించారు. గోలేటి ఓపెన్ కాస్టు ద్వారా 15 సంవత్సరాల పాటు నిరాటంకంగా బొగ్గు ఉత్పత్తి చేయవచ్చని సింగరేణి యాజమాన్యం అంచనా వేస్తోంది. ఈ ఓపెన్ కాస్టులో 36 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు అందుబాటులో ఉన్నట్టు అన్వేషణలో బయటపడింది. గోలేటి ఓపెన్‌కాస్టులో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాగానే మాదారం ఓపెన్ కాస్టు ఏర్పాటుకు ప్రక్రియను మొదలుపెట్టాలని అధికారులు ఆలోచిస్తున్నారు. మాదారం ఓపెన్ కాస్టు జీవితం కాలం సుమారు 20 సంవత్సరాల పాటు ఉంటుందనేది అధికారుల అంచనా. ఏరియాలో గోలేటి ఓపెన్ కాస్టుతో పాటు మాదారం ఓపెన్ కాస్టు కూడా ప్రారంభమైతే బెల్లంపల్లి ఏరియాకు పూర్వ వైభవం వస్తుంది.

2022 అక్టోబరులో ప్రజాభిప్రాయ సేకరణ

బెల్లంపల్లి ఏరియా భవిష్యత్తు ఆశాదీపంగా భావిస్తున్న గోలేటి ఓపెన్ కాస్టుకు ఇప్పటి వరకు స్టేజ్-1 అనుమతులు కూడా రాకపోవటం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని సంవత్సరాలుగా స్టేజ్-1 అనుమతుల కోసం మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాల్‌మెంటు, ఫారెస్టు అధికారులకు సింగరేణి అధికారులు దరఖాస్తులు చేసుకున్నారు.కింది స్థాయి నుంచి కేంద్రం వరకు ఒక్కొక్క స్థాయిలో జాప్యం జరుగుతూనే ఉంది. ప్రస్తుతం స్టేజ్-1 అనుమతులకు సంబంధించిన ఫైల్ చివరి దశకు చేరుకుంది. ఏప్రిల్ నెలలోనైనా ఈ అనుమతుల ప్రక్రియ పూర్తి అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అనుమతులు రాగానే పర్యావరణ అనుమతులతో పాటు స్టేజీ-2 అనుమతులు సాధించేందుకు ముందస్తు చర్యలను చేపట్టారు. గోలేటి ఓపెన్‌కాస్టు కోసం సింగరేణి యాజమాన్యం 2022 అక్టోబరులో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఒకసారి ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి అయిన తర్వాత మూడేళ్లలోపు ప్రాజెక్టును ప్రారంభించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాల్సి ఉంటుంది. దీంతో అక్టోబరు నెలలోగా స్టేజ్-1 అనుమతులతో పాటు పర్యావరణ అనుమతులు కూడా సాధించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

అటవీ భూముల అనుమతుల్లోనే ఆలస్యం..

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాతో పాటు మంచిర్యాల జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో సింగరేణి యాజమాన్యం చేపట్టనున్న గోలేటి ఓపెన్ కాస్టుకు 1,358.280 హెక్టార్లలో భూభాగం అవసరం ఉంది. అందులో గోలేటి-1, గోలేటి-1ఎ, అబ్బాపూర్ ఓపెన్ కాస్టు, బెల్లంపల్లి ఓపెన్‌కాస్టు-2 ఎక్స్‌టెన్షన్ బ్లాకులో సింగరేణి యాజమాన్యం 594.071 హెక్టార్ల భూమిని సేకరించింది. ప్రస్తుతం అట్టి భూమి సింగరేణి ఆధీనంలోనే ఉంది. మిగిలిన 665.914 హెక్టార్ల భూమిని కొత్తగా యాజమాన్యం సేకరించాల్సి ఉంది. అందులో 59 ఎకరాలు మాత్రమే ప్రైవేటు భూమి. మిగిలినదంతా అటవీ శాఖకు చెందిన భూమి కావటంతో భూ సేకరణ ప్రక్రియలో కొంత జాప్యం జరుగుతున్నట్టు తెలుస్తోంది. ప్రైవేటు భూమి సేకరణ ప్రక్రియ కలెక్టర్ పరిధిలో ఉండగా, త్వరలోనే దానికి అవార్డు కానుంది. మిగిలిన అటవీ శాఖ భూమిని సేకరించటానికి స్టేజ్-1, స్టేజ్-2 అనుమతులతో పాటు పర్యావరణ అనుమతులు కూడా రావాల్సి ఉంది. అనుమతుల కోసం అధికారులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

త్వరలో ఉత్పత్తిని ప్రారంభిస్తాం..



విజయ్ భాస్కర్‌రెడ్డి, ఏరియా జనరల్ మేనేజర్

బెల్లంపల్లి ఏరియా నూతనంగా ప్రారంభించనున్న గోలేటి ఓపెన్ కాస్టును ఈ వార్షిక సంవత్సరంలో ప్రారంభించటానికి ప్రయత్నాలు చేస్తున్నాము. వాటికి సంబంధించి స్టేజ్-1 అనుమతులు త్వరలోనే వచ్చే అవకాశాలున్నాయి. అవి రాగానే స్టేజ్-2 అనుమతులతో పాటు పర్యావరణ అనుమతులను తీసుకుంటాం. పరిస్థితులు అనుకూలిస్తే ఈ వార్షిక సంవత్సరంలోనే గోలేటి ఓపెన్‌కాస్టు నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేస్తున్నాం.

పోగొట్టుకున్న పర్సు అందజేత

చెన్నూరు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సు అనిత తన పర్సును పోగొట్టుకోగా పర్సును గుర్తించి ఆమెకు అప్పగించినట్లు సీఐ దేవేందర్‌రావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. అనిత తన విధులు ముగించుకుని ఆటోలో ఆసుపత్రి నుంచి బస్టాండ్ వైపు వెళ్తున్న క్రమంలో గాంధీచౌక్ మూల మలుపు వద్ద పర్సు ఆటో నుంచి కింద పడిపోయింది. ఆటో దిగిన తర్వాత పర్సు లేదని గుర్తించిన అనిత ఆటోడ్రైవర్ సహాయంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. దీంతో హోంగార్డు అబ్దుల్ ఖదీర్, గన్‌మెన్‌ల సహాయంతో సీసీ కెమెరాలను పరిశీలించి పర్సును గుర్తించి బాధితురాలు అనితకు అందజేశారు. పర్సులో రూ. 10 వేల నగదు, ఒక బంగారు రింగ్ ఉందని తెలిపారు. పర్సు అందించిన పోలీసులకు అనిత కృతజ్ఞతలు తెలిపారు. హోంగార్డు అబ్దుల్ ఖదీర్‌ను, ఆటో డ్రైవరు కిష్టయ్యను సీఐ శాలువాతో సత్కరించారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణం సర్‌సిల్క్‌లోని ఓ ఇంట్లో ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో మంటలు చెలరేగడంతో ఇంట్లోని పరికరాలు దగ్ధం అయ్యాయి. ఒక్కసారిగా మంటలు రావడంతో బాధితుడు శ్రీనిత్ ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే వచ్చిన అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఇంట్లోని వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రమాదంలో లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ అధికారి భీమయ్య తెలిపారు. లీడింగ్ ఫైర్ అధికారి విజయ్‌కుమార్, సిబ్బంది ఖలీల్, నాగరాజు, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా అధికారిపై చీటింగ్ కేసు నమోదు

మంచిర్యాలక్రైం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మందమర్రికి చెందిన ఆర్టీఐ కార్యకర్త నోముల రాజేందర్‌గౌడ్ 2024 ఏప్రిల్ 10న మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారికి అవుట్ సోర్సింగ్ వివరాలు కావాలని ఆర్‌టీఐ 2005 చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్నారు. 10,034 పేజీలు ఉన్నాయని ఒక్క పేజీకి 2.50 రూపాయల చొప్పున మొత్తం 25,085 రూపాయలు చెల్లించాలని ఫిర్యాదుదారుడికి తెలుపడంతో రాజేందర్‌గౌడ్ 25,085 రూపాయలను డీడీ రూపంలో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం పేరు మీద చెల్లించారు. అయినప్పటికీ సమాచారం ఇవ్వకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు ఉపాధి కల్పన అధికారిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ప్రస్తుతం అధికారి కుమురంతి భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఉపాధి కల్పన అధికారిగా కొనసాగుతున్నారు. అక్కడ కూడా ఆర్టీఐకి స్పందించకపోవడంతో కోర్టులో కేసు వేయగా ప్రస్తుతం కేసు నడుస్తోంది.

మారిన వ్యవసాయ అధికారుల ఫోన్ నంబర్లు

ఆసిఫాబాద్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యవసాయ శాఖ ఫోన్ నంబర్లు మారినట్లు జిల్లా వ్యవసాయాధికారి రావురి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా, డివిజన్, మండల వ్యవసాయాధికారుల ఫోన్ నంబర్లు మారాయని, నేటి నుంచి కొత్త నంబర్లు అందుబాటులో ఉంటాయని రైతులు గమనించాలని కోరారు. జిల్లా వ్యవసా యాధికారి ఫోన్ నంబర్ 8977748730, ఏడీఏ టెక్నికల్ 8977748780, ఏవో టెక్నికల్-1 8977748790, ఏవో టెక్నికల్-2 8977748799, ఏవో టెక్నికల్-3 8977748801, ఆసిఫాబాద్ సహాయ సంచాలకులు 8977748810, కాగజ్‌నగర్ సహాయ సంచాలకులు 8977748816, సిర్పూర్(యూ) సహాయ సంచాలకులు 8977748819, ఆసిఫాబాద్ ఏవో 8977748820, తిర్యాణి ఏవో 8977748869, వాంకిడి ఏవో 8977748870, రెబ్బెన ఏవో 8977748846, కాగజ్‌నగర్ ఏవో 8977748836, బెజ్జూరు ఏవో 8977748826, చింతలమానేపల్లి ఏవో 8977748827, దహెగాం ఏవో 8977748834, కౌటాల ఏవో 8977748842, పెంచికలపేట ఏవో 8977748845, సిర్పూర్(టి) ఏవో 8977748860, జైనూరు ఏవో 8977748835, కెరమెరి ఏవో 8977748837, లింగాపూర్ ఏవో 8977748843, సిర్పూర్(యూ) ఏవోలను 8977748867 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

లొద్దిగూడ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్తాం

బీజేపీ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్

జైనూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డబోలి పంచాయతీలో గల లొద్దిగూడ ఆదివాసుల సమస్యలను ఆదిలాబాద్ ఎంపీ గోడాం నగేష్ దృష్టికి తీసుకెళ్తానని బీజేపీ మండల అధ్యక్షుడు మేస్రాం జ్ఞానేశ్వర్ను సోమవారం తెలిపారు. జ్ఞానేశ్వర్ లొద్దిగూడను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆదివాసులతో ఆయన సమావేశం అయ్యారు. గ్రామంలో నెలకొన్న సమస్యల్ని ఆదిలాబాద్ ఎంపీ గోడాం నగేష్ దృష్టికి తీసుకెళ్లి వాటిని త్వరగా పరిష్కరిస్తామన్నారు. తమకు రాకపోకలకు రోడ్డు సదుపాయం లేదన్నారు. తాగు నీటి కోసం వాగు పక్కకు చెలిమె ఏర్పాటు చేసి కలుషిత నీటిని తాగుతున్నామని వారు వివరించారు. వర్షాకాలంలో వ్యాధులు వస్తే ఎడ్ల బండి ద్వారా సమీప ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందని వారు వాపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీ రామారావు ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఇళ్లలోనే నివసిస్తున్నామని అవి ఇప్పుడు శిథిలావస్థకు చేరుకున్నాయని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల్ని ఎంపీతో పాటు అధికారులకు వివరించి తగు న్యాయం చేస్తామని బీజేపీ నాయకులు వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాథోడ్, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లొద్దిగూడలోని ఆదివాసులతో బీజేపీ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్

మహాబోధి మహావిహార్‌ను బౌద్ధులకు అప్పగించాలి

వాంకిడి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బిహార్ రాష్ట్రం బుద్దగయ నగరంలోని మహాబోధి మహా విహార్‌ను బౌద్ధులకు అప్పగించాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జీతామన్ బుద్ధ విహార్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏప్రిల్ 5న చలో బుద్ధగయ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బుద్ధ గయ వెళ్లలేని వారు హైదరాబాద్ ఇందిరా పార్కు నుంచి ట్యాంక్‌బండ్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతిర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ నెల 3న వాంకిడి మండల కేంద్రంలో శాంతియుత ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 5న సామ్రాట్ అశోక్ జయంతిని, 11న మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని, 14న అంబేద్కర్ జయంతిని ప్రతీ గ్రామంలో ఘనంగా జరపాలన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్‌చార్జి సందీప్, నాయకులు రాజేంద్రప్రసాద్, విలాస్, ప్రతాప్, విజయ్, రమేష్, మహేష్, రాకేష్ పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం

మైసమ్మ ఆలయంలో నవరాత్రోత్సవాలు ప్రారంభం



పూజలు చేస్తున్న మేనేజర్ దంపతులు

శ్రీరాంపూర్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే-6 గనిపై ఉన్న మైసమ్మ ఆలయంలో సోమవారం ఉగాది వసంత నవరాత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. మేనేజర్ తిరుపతి దంపతులు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతీ ఉగాది సందర్భంగా వసంత నవరాత్రులు నిర్వహిస్తామని మేనేజర్ తిరుపతి పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రక్షణాధికారి కాదాసి శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ మర్రి కొమురయ్య, సంక్షేమాధికారి సురేందర్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, పిట్ కార్యదర్శి సంఘం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సంస్థకు చేసిన సేవలు మరువలేనివి

శ్రీరాంపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు తమ ఉద్యోగకాలంలో సింగరేణి సంస్థకు చేసిన సేవలు మరువలేనివని అధికారులు, యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శ్రీరాంపూర్‌లోని పలు గనులపై రిటైర్డ్ ఉద్యోగులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఆర్‌కే-7 గనిపై ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ ఫ్రాన్సిస్‌ను మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జె శంకర్ రావు, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కె సురేందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు గరిగె స్వామి, పేరం రమేష్, మెండె వెంకన్న, రాకేష్‌రెడ్డి, సంక్షేమాధికారి సంతన్, తదితరులు పాల్గొన్నారు. ఎస్‌ఆర్‌పీ-1 గనిపై గుమ్మడి సత్తయ్యను, ఎస్‌ఆర్‌పీ-3 గనిపై దాసరి సమ్మిరెడ్డిని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కె సురేందర్ రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ సన్మానించారు.

కైరిగూడ ఓసీలో వంద శాతం ఉత్పత్తి

రెబ్బెన, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా కైరిగూడ ఓపెన్ కాస్టు ద్వారా 2024-25 వార్షిక సంవత్సరంలో వంద శాతం ఉత్పత్తి సాధించామని బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి మేనేజర్ మచ్చగిరి నరేందర్ తెలిపారు. సోమవారం గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-25 వార్షిక సంవత్సరంలో బెల్లంపల్లి ఏరియాలో ప్రస్తుతం నడుస్తున్న ఏకైక ఓపెన్ కాస్టు కైరిగూడ ద్వారా 37.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యంగా నిర్దేశించామన్నారు. మార్చి 31 నాటికి ఉత్పత్తి లక్ష్యాన్ని పూర్తి చేసి వంద శాతం ఉత్పత్తి సాధించామన్నారు. వంద శాతం ఉత్పత్తి సాధనకు కృషి చేసిన కైరిగూడ ఓపెన్‌కాస్టు కార్మికులను, సూపర్‌వైజర్లను, అధికారులను అభినందించారు. 2025-26 వార్షిక సంవత్సరంలో కైరిగూడ ఉత్పత్తి లక్ష్యం 35 లక్షల టన్నులు నిర్దేశించామని తెలిపారు. సమావేశంలో ఎస్‌ఓటు జీఎం రాజమల్లు, పర్సనల్ మేనేజర్ తిరుపతి, ఐఈడీ ఉజ్వల్ కుమార్ బెహార, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మేనేజర్ ఎం నరేందర్, మాట్లాడుతున్న మందమర్రి జీఎం దేవేందర్

మందర్రి ఏరియాలో 78 శాతం..

మందమర్రి టౌన్: మందమర్రి ఏరియాకు నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యం 34 లక్షలు కాగా 27 లక్షలు (78 శాతం) సాధించామని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. సోమవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి 31 వరకు 27 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సర లక్ష్యాలపై ఇప్పటి నుంచే ప్రత్యక దృష్టి సారించాలని తెలిపారు. ఏరియాలో కేకే 5 గని అధిక శాతం ఉత్పత్తి సాధించి ముందంజలో ఉందని, గని కార్మికులకు, ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమావేశంలో ఎస్వోటూ జీఎం విజయప్రసాద్, పీఎం శ్యాంసుందర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాల ఆరోగ్యానికి పెద్దపీట



నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ప్రారంభిస్తున్న సీఎండీ బలరాం

మందమర్రి టౌన్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ఉద్యోగుల కుటుంబాల ఆరోగ్యానికి యాజమాన్యం పకడ్బందీ నిర్ణయాలతో ముందుకు వెళ్తుందని సింగరేణి సీఎండీ బలరాం తెలిపారు. సోమవారం కొత్తగూడెంలోని మెయిన్ ఆసుపత్రి వద్ద 3.46 కోట్లతో భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పోలిస్తే ప్రస్తుతం సింగరేణిలో ఉద్యోగుల వైద్యానికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామని చెప్పారు. ఆధునిక కళాశాల నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత, డైరెక్టర్ ఈఅండ్‌ఎం సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు కృషి

మందమర్రిటౌన్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో కొత్త గనుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించామని, ముఖ్యమంత్రిని కలిసి నివేదికలను అందజేస్తామని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి తెలిపారు. సోమవారం మందమర్రిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్త గనుల ఏర్పాటుపై సింగరేణి ఉన్నతాధికారులతో మాట్లాడమని తెలిపారు. సింగరేణి సీఎండీ బలరాం దృష్టికి కూడా గనుల ఏర్పాటు విషయం తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. త్వరలోనే సింగరేణి అధికారులతో సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. మంత్రి పదవికి సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నకు తనకు పదవులపై పెద్ద ఆశ లేదని, ఏ పదవీ ఇచ్చినా దానికి న్యాయం చేయడమే తన లక్ష్యమన్నారు. నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

గ్రూప్-1లో 552వ ర్యాంక్

మందమర్రిటౌన్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కెట్ ఏరియాకు చెందిన దుర్గం క్రాంతి ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో 452.5 మార్కులు సాధించి 552 ర్యాంకు సాధించాడు. క్రాంతి ఆంధ్రప్రదేశ్‌లోని గూడూరులో మైనింగ్ డిప్లొమా పూర్తి చేశాడు. సింగరేణిలో జేఎంటీగా ఎంపిక య్యాడు. ప్రస్తుతం మందమర్రిలోని శాంతిఖని గనిలో విధులు నిర్వహిస్తు న్నాడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో విధులు నిర్వహిస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు. గ్రూప్-1 ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించడంతో కుటుంబీకులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు అభినందించారు.

గురుకుల ఫలితాల్లో విద్యార్థి ప్రతిభ

కౌటాల మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం మొగడ్‌దగడ్ గ్రామానికి చెందిన గోగర్ల రాజశేఖర్ గురుకుల కామన్ ఎంట్రెన్స్ పరీక్షలో ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు, ఆసిఫాబాద్ జిల్లా మొదటి ర్యాంకు సాధించారు. గోగర్ల పద్మాకర్, రజిత దంపతుల కుమారుడు రాజశేఖర్ చిన్ననాటి నుంచే చదువులో రాణిస్తున్నాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సహకారంతో సైనిక్ గురుకుల పాఠశాల పరీక్ష రాశారు. రెండు రోజుల క్రితం వెలువడిన ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడంతో మండల ప్రజలు అభినందించారు.

గోవింద్‌రావుకు ఘన నివాళి

కెరమెరి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తొలితరం ఆదివాసీ ఉద్యమకారుడు కోరెంగ గోవిందరావు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్, పలువురు బాధిత కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అజయ్, నాయకులు మనోజ్, వరుణ్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రదీప్

కాసిపేట, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ. 2.83 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా బుగ్గ మల్లన్న శిఖర ప్రతిష్ఠ

భీమిని, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని బుగ్గ మల్లన్న ఆలయంలో సోమవారం శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. అచ్చలాపూర్ వేద పండితులు అప్పాల శ్యామ్‌ప్రణీత్ శర్మ ఆధ్వర్యంలో పూజ క్రతువును బండి శ్రీకాంత్‌గౌడ్ దంపతులచే పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ, వాస్తు పూజలు, యంత్ర ప్రతిష్ఠ, ధ్వజప్రతిష్ఠ, నవగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం లక్ష్మీ గణపతి, నవ గ్రహ, వాస్తు హోమాలు నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఢిల్లీకి తరలివెళ్లిన బీసీ నాయకులు

జైపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : బీసీ హక్కుల రిజర్వేషన్‌ల కోసం ఈ నెల 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నాకు జైపూర్ మండల బీసీ నాయకులు సోమవారం జిల్లా బీసీ సంఘం నాయకుడు ఆవిడపు గణేష్ ఆధ్వర్యంలో రైలులో తరలి వెళ్లారు. ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్‌ల సాధన కోసం ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు.ఖ

ఈ యేడూ.. కష్టాలేనా..?



దేవునిగూడ వాగు దాటుతున్న ప్రజలు

వంతెన నిర్మాణాలు లేక అవస్థలు పడుతున్న గిరిజనులు

నిధులు మంజూరైన మూలన పడ్డ ప్రతిపాదనలు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు



వాగు దాటుతున్న ద్విచక్ర వాహనదారుడు

జన్నారం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే గిరిజన, ఆదివాసీ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు ఆశించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతారని ఆశించిన ఆదివాసీ గిరిజనులకు నిరాశే ఎదురవుతోంది. కొన్ని గ్రామాల్లో వంతెనల నిర్మాణాలు లేక వాగులు దాటలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం సైతం ఆఖరి దశలో వంతెనల నిర్మాణాలకు ప్రతిపాదనలు తయారు చేసి నిధులు సైతం మంజూరు చేసింది. కానీ ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా గతంలో మంజూరైన వంతెనలను మూలన పడేసి వాటి నిధులను వేరే అభివృద్ధి పనులకు ఉపయోగించారు. మండలంలోని ఆదివాసీ గ్రామాలైనలో తొర్రె, చిన్న లోతొర్రె, లక్ష్మీపూర్‌తండా (ఏ), లక్ష్మీపూర్ తండా (బీ), గోండుగూడ ఈ ఐదు గ్రామాల్లో సుమారు 250కు పైగా కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడి ఆదివాసీ, గిరిజనులు వర్షాకాలం వచ్చిందంటే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. గతంలో దేవునిగూడ పంచాయతీలో ఈ ఐదు గ్రామాలు ఉండేవి. లోతొర్రెను గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడంతో ఈ ఐదు గ్రామాలు దాని పరిధిలోకి వెళ్లాయి. ఈ ఐదు గ్రామాలకు వెళ్లాలంటే దేవుని గూడ గ్రామం నుంచి అటవీ గుండా వచ్చే వాగు ప్రతి వర్షాకాలంలో ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో వర్షాకాలం 3 నెలల పాటు బాహ్యాప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోతాయి. దీంతో బిక్కుబిక్కుమంటూ జీవనం వెళ్లదీయాల్సిన పరిస్థితి ఉంది.

మంజూరైన నిధులు మళ్లించి..

వాగుపై వంతెన నిర్మాణానికి గతంలో రూ. 20 లక్షల నిధులను గత ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే అదే సమయంలో ఎన్నికల కోడ్ రావడం, కాంట్రాక్టర్ సైతం నిధులు సరిపోవని వదిలేయడంతో నిలిచిపోయింది. దీంతో మళ్లీ ప్రతిపాదనలు పంపారు. మంజూరైన రూ. 20 లక్షల నిధులను ఇప్పటి ప్రజాప్రతినిధులు వేరే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు వినియోగించారు. దీంతో వంతెన మూలన పడిందే తప్ప ప్రజల ఆకాంక్ష కలగానే మారింది. ఇదిలా ఉండగా జన్నారం పంచాయతీ పరిధిలోని గోండు గూడ, గడ్డం గూడ గ్రామాలకు వెళ్లే రహదారి పై జన్నారం వాగు ఉంది. వర్షాకాలంలో వాగు ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు వాగు దాటలేకపోతున్నారు. జన్నారానికి చెందిన రైతుల పొలాలు అధికంగా వాగు అవతల పక్కనే ఉండడంతో అటు రైతులు, ఇటు గోండు గూడ, గడ్డంగూడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వర్షాకాలంలో వాగు అతవలపక్కకు వెళ్లిన ప్రజలు వర్షాలు వచ్చి వాగు పొంగి ప్రవహిస్తే అటే ఆగిపోవాల్సిన పరిస్థితి నెల కొంటోంది. ఈ పరిస్థితులను గమనించి వాగుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సైతం ఎన్నికల కోడ్ అడ్డు వచ్చింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వంతెన నిర్మాణం పక్కన పెట్టింది. అధికారులు మాత్రం వంతెన మంజూరు కోసం ఎదురు చూస్తున్నామని చెబుతుండగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా నర్సింగాపూర్, రోటిగూడ వాగులపై వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయగా పనులు మాత్రం సాగడం లేదు. ఈ వేసవిలో వంతెనల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తే ప్రజల కష్టాలు తీరేవి. కానీ ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో ఈ సారి కూడా వర్షాకాలంలో వాగుల వల్ల కష్టాలు పడక తప్పదని ప్రజలు వాపోతున్నారు.

వంతెన నిర్మిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి



మా గ్రామాలకు వెళ్లాలంటే సరైన రోడ్లు, వాగులపై వంతెనలు లేక ఇబ్బందులు పడుతున్నాం. వంతెనల నిర్మాణం జరిగితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. రవాణా సౌకర్యం మెరుగు పడుతుంది. వర్షాకాలంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఏర్పడతాయి. ఇప్పటి కైనా ప్రజాప్రతినిధులు దృష్టి సారించి వంతెనలు నిర్మించాలి.

ఆత్రం నర్సింగరావు, లోతొర్రె

వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నాం



వర్షాకాలం వచ్చిందంటే వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో వాగులు దాటలేక పోతున్నాం. జ్వరాలు, ఇతర అత్యవసర సమయంలో ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితి దాపురించింది. గత ప్రభుత్వం వంతెనలు మంజూరు చేసినా నిధులు సరిపోవని కాంట్రాక్టర్ చే తులెత్తేశాడు. ఇప్పుడున్న ప్రభుత్వం వర్షాకాలంలోగా వంతెనలు నిర్మించి కష్టాలను తీర్చాలి.

- ఆర్ఎస్ జ్యోతిరామ్, లోతొర్రె

ప్రతిపాదనలు పంపించాము

ప్రభుత్వానికి ప్రదిపాదనలు పంపించాము. నిధులు మంజూరు కాగానే పనులు మొదలు పెడతాము. గతంలో ఎన్నికల కోడ్ రావడంతోనే పనులు నిలిచిపోయాయి. నిధులు మంజూరు కాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాము.

సుబ్బారెడ్డి
పంచాయతీ రాజ్, ఏఈ

సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేత



హెచ్ఎంఎస్ నాయకులకు వినతి పత్రం ఇస్తున్న కాంట్రాక్టు కార్మికులు

జైపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీపీపీకి సంబంధించిన రైల్వే లైన్ సైడింగ్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలను పెంచాలని కోరుతూ హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ విక్రమ్‌కుమార్, ఉపాధ్యక్షులు సాయికృష్ణరెడ్డిలకు కాంట్రాక్టు కార్మికులు సోమవారం వినతి పత్రం అందించారు. కాంట్రాక్టు కార్మికులు మాట్లాడుతూ రైల్వేలైన్ సైడింగ్ కాంట్రాక్టు కార్మికులతో కాంట్రాక్టర్ వెట్టి చాకిరి చేయిస్తూ అన్‌స్కిల్డు వేతనాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. దుమ్ము దూళితో ఇబ్బందులు పడుతున్నామని, అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, దీంతో ఆస్పత్రుల్లో లక్షలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోందన్నారు. తమకు స్కిల్డు వేతనాలను అందించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. నాయకులు మాట్లాడుతూ ఎస్టీపీపీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్ర టరీ రాజు, సంతోష్ పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

మంచిర్యాలక్రైం, మార్చి31 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం కోలంగూడ ర్యాలీ గ్రామానికి చెందిన ఆత్రం భీము అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ వినీత తెలిపారు.

ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం భీము మేకలు కాసి ఇంటి వద్దన వాటిని కట్టేసి బయటికి వెళ్లాడు. రాత్రి సమయం వరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకగా ర్యాలీ గ్రామం నుంచి కోలంగూడ మార్గ మధ్యలో రోడ్డు పక్కన కిందపడి ఉన్నాడు. తలకు బలమైన గాయం తగిలి ఉంది. దీంతో వెంటనే అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. భీము మద్యం మత్తులో కిందపడి ఉంటాడా లేక ఇతర కారణాల చేత మృతి చెందాడా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కుమారుడు చిన్ను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



లక్షెట్టిపేట దర్గా వద్ద ప్రార్థనలు



జైపూర్‌లో ముస్లింల ప్రార్థనలు



నెన్నెలలో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు

ఘనంగా రంజాన్ వేడుకలు



చెన్నూర్‌లో ముస్లిం సోదరుడికి ఎమ్మెల్యే వివేక్ ఆలింగనం

మందమర్రిటౌన్/చెన్నూరు/కన్నెపల్లి/ వేమనపల్లి/కాసిపేట/బెల్లంపల్లి/మందమర్రి రూరల్/దండెపల్లి/జైపూర్/గర్మిళ్ల/తాండూర్/లక్షెట్టిపేట/భీమారం/నెన్నెల/రామకృష్ణాపూర్ మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి తెలిపారు. సోమవారరం జాన్ పండగ సందర్భంగా మందమర్రి పట్టణంలోని సీఈఆర్ క్లబ్ వద్ద గల ఈద్గా, విద్యానగర్‌లోని ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిములను కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముస్లింలకు పవిత్రమైన పండగ రంజాన్ అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని చాలా మంది ముస్లింలు ఈద్గాల అభివృద్ధికి కృషి చేయాలని కోరగా నిదులను కేటాయించామన్నారు. తమ పార్టీ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు పెద్దలు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



మందమర్రిలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



తాండూర్‌లో మసీదు వద్ద ముస్లింలు



బెల్లంపల్లిలో..



దండెపల్లిలో..

సన్నబియ్యం పండుగ..

(5వ పేజీ తరువాయి)

వార్డుల వారిగా ప్రజాపాలన ద్వారా ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు సేకరించారు. అయితే నెలలు గడిచిన ఈ దరఖాస్తుల పరిశీలన ఇంకా పూర్తికాలేదు. సేకరించిన దరఖాస్తులను అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అర్హులను తేల్చాల్సి ఉంది. అయితే విచారణ జరపాల్సిన సంబంధితశాఖల అధికారయంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా కార్డుల పరిశీలన జరగడం లేదు. పరిశీలన జరిపి అర్హులుగా తేల్చిన జాబితాను జిల్లా పౌరసరఫరాల శాఖకు అందిస్తే కొత్తగా పెరిగిన కార్డులు ఆ మేరకు సభ్యుల లెక్కచొప్పున సన్నబియ్యం డిమాండ్‌ను ప్రభుత్వానికి అందజేసే అవకాశం ఉండేది. పరిశీలన పూర్తికాకపోవడంతో ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాక కొత్తకార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం కాలేదు. దరఖాస్తుల పరిశీలన ఎప్పటికీ పూర్తవు తుందనే దానిపై కూడ ఇంకా స్పష్టత లేదు.

జిల్లాలో 423షాపుల ద్వారా బియ్యం పంపిణీ..

మంచిర్యాల జిల్లాలో 423 షాపుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుంది. జిల్లాలో మొత్తం 2,19,106 తెల్ల రేషన్ కార్డులు ఉండగా సుమారు 7వేలపై చిలుకు మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమవుతాయి. సన్నబియ్యం కోటా కింద జిల్లా వ్యాప్తంగా అన్ని షాపులకు ఇప్పటి వరకు 4143.692 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా జరిగింది. సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన రెండు మూడు రోజుల్లో పూర్తికోటా షాపులకు చేరే అవకాశాలు ఉన్నాయి.

నాసిరకంగా రోడ్ల నిర్మాణాలు

బీజేపీ నాయకుల నిరసన

వేమనపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న సిమెంటు రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా చేపడుతున్నారని సోమవారం బీజేపీ నాయకులు వేమనపల్లిలో వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద రూ. 80 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడుతుండగా ఏ మాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్నారు. మట్టి కలిపిన నాసిరకం ఇసుకను వాడుతున్నారని, రోడ్డు కొలతలకు తగినట్లుగా నిర్మాణం చేయడం లేదన్నారు. రోడ్డు మధ్యలో ఇసుకను పోసి కాంక్రీటు మందాన్ని తగ్గిస్తున్నారని, క్యూరింగ్ చేయడం లేదని పేర్కొన్నారు. నాసిరకంగా నిర్మిస్తుండడంతో రోడ్లు పగుళ్లు తేలే అవకాశాలున్నాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్లను పరిశీలించి నాణ్యతగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎనుముల వెంకటేష్, కంపెల అజయ్‌కుమార్, కోయిల స్వామి, చౌదరి మధునయ్య పాల్గొన్నారు.

పండితులకు సన్మానం



పండితులను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

తాండూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : ఉగాది సందర్భంగా తాండూర్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో జ్యోతిష్య పండితులు సుబ్బా బాలాజీశర్మకు వాసవీ క్లబ్ సభ్యులు సన్మానం చేశారు. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం చేశారు. ఈ ఏడాది ఏ రాశి వారికి ఎలా ఉండబోతుంది అనేది వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు సంతోష్‌కుమార్, మధుసూదన్, కృష్ణ, మహేష్, బాస్కర్, అక్షయ్, సంతోష్, సూర్య ప్రకాష్, విశ్వనాథ్, ఆలయ పూజారి వినాయకరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కేజీబీవీలో అధికారుల విచారణ

భీమిని, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మూడు రోజుల క్రితం పాఠశాలలో పనిచేస్తున్న బయోసైన్స్ ఉపాధ్యాయురాలు సుజాత విద్యార్థినులను కొట్టిన విషయంపై అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఈ విషయం పలు పత్రికల్లో రావడంతో స్పందించిన కలెక్టర్ విచారణ చేయాలని డీఈవోను ఆదేశించారు. దీంతో సోమవారం విద్యాశాఖ క్వాలిటీ కంట్రోల్ కో ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, ఎంఈవో కృష్ణమూర్తితో కలిసి విచారణ జరిపారు. పాఠశాలలో చదువుతున్న బాలికలను విచారించగా ఉపాధ్యాయురాలు కొట్టిన విషయం నిజమేనని తెలిపారు. విద్యార్థినులపై అకారణంగా చేయి చేసుకోవడం వాస్తవమేనని విచారణలో తేలిందని ఈ విషయాన్ని నివేదిక రూపంలో కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కేజీబీవీ ప్రత్యేకాధికారికి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, సమయ పాలన పాటించాలని, విద్యార్థినీల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఇంటి పన్ను వసూళ్లలో జైపూర్ మండలం ప్రథమ స్థానం

జైపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఇంటి పన్నుల వసూళ్లను 96 శాతం సాధించి జిల్లాలోనే జైపూర్ మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావులు సోమవారం పేర్కొన్నారు. మండలంలోని 20 గ్రామపంచాయతీల్లో 11 గ్రామపంచాయతీలు వంద శాతం, మిగిలిన గ్రామపంచాయతీల్లో 95 శాతంకు పైగా ఇంటి పన్నుల వసూళ్ల పూర్తి చేసి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని అభినందించారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్

రామకృష్ణాపూర్, మార్చి31 (ఆంధ్రజ్యోతి): క్యాతన్‌పల్లి మున్సిపాలిటి, గద్దెరాగడి వద్ద సోమవారం చెన్నూర్ ఎమ్మెల్యే చలివేంద్రాన్ని ప్రారంభించారు. 7వ వార్డు కాంగ్రెస్ నాయకులు బండారి నగేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వేసవి తాపాన్ని తట్టుకొని ప్రజలకు చల్లని నీటితో పాటు మజ్జిగను అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు రాజు, రాజం, నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

దండేపల్లి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు సోమవారం దండేపల్లిలో ఈద్గా వద్ద, తాళ్ళపేటలో మసీదు వద్ద రంజాన్ పండుగ రోజున ముస్లింలు నల్ల బ్యాడ్జిలు ధరించి శాంతియుత నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ బిల్లును వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ఈచట్టం తేవాలని చూస్తుందన్నారు. చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో దండేపల్లి, తాళ్లపేట ముస్లిం మత పెద్దలు, కమిటీ నిర్వహకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు


దరఖాస్తు గడువు పొడిగించాలి

గర్మిళ్ల, మార్చి31 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు గడువు పొడిగించాలని ధర్మ సమాజ్‌పార్టీ జిల్లా నాయకుడు నందిపాటి రాజు కోరారు. కుల ఆదాయ ధృవీకరణ పత్రాలకోసం లక్షల మంది యువత దరఖాస్తు చేసుకుంటున్నారు. కొన్ని తహసీల్దార్ కార్యాలయంలో సర్వర్‌డౌన్ ఉండడం వల్ల సర్టిఫికేట్లు జారీ అవడానికి చాలా సమయం పడుతుందన్నారు. ఈ సమస్యను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు గడువు పొడగించాలని కోరారు. జిల్లా నాయకులు రామస్వామి, నాయకులు రాజు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగి ఇంట్లో చోరీ

మంచిర్యాలక్రైం, మార్చి31 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం ఎస్ఆర్ఆర్‌కాలనీకి చెందిన తొగరి రాధాక్రిష్ణ సింగరేణి ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాధాక్రిష్ణ ఈ నెల 29న తన కూతురి వద్దకు హైదరాబాద్‌కు వెళ్లాడు. తెల్లవారు జామున ఇంటి వెనుకాల ఉండే వారు ఫోన్ చేసి ఇంటిలో కోతులు చొరబడ్డాయని సమాచారం ఇచ్చారు. దీంతో ఇంటి యజమాని తన బంధువులకు తెలపడంతో వారు వచ్చి చూసే సరికి ఇంటిడోరు తాళం పగుల కొట్టి లాకర్ తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. 20 గ్రాముల బంగారం, 50 తులాల వెండి మొత్తం 65వేలు చోరీకి గురైనట్లు బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సన్న బియ్యం పండుగ



రేషన్‌షాపుల్లో సన్నబియ్యం దించుతున్న హమాలీలు

- ఏర్పాట్లలో పౌరసరఫరాల శాఖ అధికారులు
- ఇప్పటికే రేషన్ దుకాణాలకు చేరిన స్టాక్
- ప్రస్తుతం పాత కార్డు దారులకే సరఫరా
- ఆందోళనలో కొత్తరేషన్‌కార్డు దారులు
- నేటి నుంచి లబ్ధిదారులకు పంపిణీకి సన్నాహాలు

మంచిర్యాల, మార్చి31(ఆంధ్రజ్యోతి): ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌షాపుల నుంచి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీకి సన్నహాలు చేస్తోంది. కార్డు కలిగిన లబ్ధిదారుల కుటుంబంలోని ఒక్కొక్క రికి ఆరుకిలోల చొప్పున సన్నబియ్యం పోసేందుకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే చౌకధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు కూడ చేరింది. ఏప్రిల్ 1 నుంచి 20వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు సన్నద్ధం అవుతుం డగా రేషన్‌డీలర్ల బయోమెట్రిక్ కొంత మేర పెండింగ్‌లో ఉంది. అది పూర్తయితే ప్రభుత్వం ప్రకటించిన విధంగా 1వతేదీ నుంచి లబ్ధిదారులకు సన్నబియ్యం అందనున్నాయి. బయోమెట్రిక్ పూర్తిగాని పక్షంలో ఒకటి రెండు రోజులు ఆలస్యంగా రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు.

పేదలకు చేకూరనున్న లబ్ధి...

రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ ద్వారా లబ్ధి దారులైన పేదలకు సన్నబియ్యం లబ్ధి చేకూరనుం ది. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు హర్షం వ్య క్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు షాపుల ద్వారా పం పిణీ అవుతున్న దొడ్డు బియ్యం అనేక మంది తిన కుండా మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేసివి నియోగిస్తున్నారు. సన్నబియ్యం ధర క్వింటాకు రూ. 5వేల నుంచి రూ.6వేల వరకు పలుకుతుం డడంతో తలకు మించిన భారమే అయినా కొనుగోలు చేయక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గత సీజన్‌లో రూ.500 బోనస్ వెచ్చించి సన్నరకం ధాన్యం కొనుగోలు చేసింది. గతంలో కాకుండా 37 శాతం బ్యాంక్ గ్యారంటీతో మిల్లర్లకు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) కోసం అప్పగించింది. సకా లంలో సన్నబియ్యం చేతికందడంతో ప్రభుత్వం చౌక ధరలకు ఇవ్వడం ద్వారా లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధమవుతుంది. ఈనేపథ్యంలో సన్నబియ్యం సరఫరాచేస్తే పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికభారం తగ్గినట్లవుతుంది.

పాతకార్డుదారులకే పంపిణీ...

ఉగాది కానుకగా తెల్లకార్డు దారులకు ప్రభుత్వం అందించే సన్నబియ్య ప్రస్తుతానికి పాతకార్డుదారుల కే అందనున్నాయి. కొత్తరేషన్‌కార్డు దరఖాస్తుదారులకు సన్న రకం ఇప్పట్లో అందే అవకాశాలు లేవు. కొత్త రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారు మరి కొంత సమయం వేచి చూడక తప్పని పరిస్థితులు ఉన్నాయి. రేషన్‌కార్డు చేతికి అందితే తప్ప బియ్యం పొందే అవకాశం లేదు. దీంతో దరఖాస్తు దారులు నిరాశకు గురవుతున్నారు. నూతన రేషన్‌కార్డుల జారీలో మార్పులు చేర్పులు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క కార్డుల పంపిణీ చేయలేదు. సన్నబియ్యం పొందడంతో పాటు రాజీవ్‌యువవికాసం కింద వివిధ కార్పొరేషన్ రుణాలకోసం దరఖాస్తు చేసుకోవాలన్న రేషన్‌కార్డు తప్పనిసరి. నూతన రేషన్ కార్డులు జారీ కాకపోవడంతో అర్హులైన పలువురు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది.

దొడ్డు బియ్యం పక్కదారి...

ఇప్పటి దాక రేషన్‌షాపుల్లో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున దొడ్డు బియ్యాన్ని ఇస్తుండగా వారు వాటిని తినేందుకు ఆసక్తి చూపడం లేదు. ఆ బియ్యాన్ని కిలో రూ. 10 నుంచి రూ.15 చొప్పున బయట వి క్రయిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రేషన్‌డీలర్లే బియ్యానికి బదులు లబ్ధిదారుల బయోమెట్రిక్ తీసు కొని నగదు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చి నట్లు తెలుస్తోంది.

పరిశీలన దశలోనే దరఖాస్తులు...

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాల్లో తెల్లరేషన్ కార్డు కోసం నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు. అదే విధంగా పాతకార్డుదారులు కూడ కుటుంబంలోని సభ్యుల చేరిక, మార్పులు, చేర్పుల విషయంలో కూడ దరఖాస్తు పెట్టుకున్నారు. మం డలాలు, గ్రామాలు..

మిగతా 7లో



తల్లిదండ్రులతో వనజ

రైతు కుటుంబంలో జన్మించి.. గ్రూప్-1లో మెరిసి

- 38వ ర్యాంకు సాధించిన బానవత్ వనజ.

దండేపల్లి, మార్చి31 (ఆంధ్రజ్యోతి): కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించింది దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన గిరిజన యువతి. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 504.5 మార్కులతో 38వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొదటిస్థానంలో నిలిచింది. బానవత్ దశరథ్ లలిత దంపతులకు వనజ మూడో కుమార్తె. వనజ చిన్నతనం నుంచి చదువులో ప్రతిభ కనబరుస్తోంది. పదవతరగతి వరకు దండేపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంది. ఐటీడీఏ స్కాలర్షిప్‌తో కరీంనగర్‌లోని అల్‌ఫోర్స్ కళాశాలలో ఇంటర్‌లో చేరింది. ఎంపీసీ విభాగంలో 959 మార్కులు సాధించింది. మూడేళ్ల క్రితం ఎస్టీ స్టడీ సర్కిల్ బంజారహిల్స్ హైదరాబాద్‌లో చేరి సివిల్‌కి సిద్ధమైంది. గ్రూప్-4 లో ఎస్టీ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు సాధించింది. కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం సంపాదించుకుంది. తర్వాత టీజీపీఎస్సీ నిర్వహించిన జూనియర్ లెక్చరర్ ఉద్యోగాల్లో ర్యాంకు సాధించి వరంగల్ జూనియర్ కళాశాలలో వారం క్రితమే ఉద్యోగంలో చేరింది. ఇప్పుడు గ్రూప్-1 ఫలితాల్లో 38వ ర్యాంకు సాధించింది. వనజకు స్థానికులు రాజకీయ నాయకులు అభినందనలు తెలుపుతూ పూలమాల శాలువతో ఘనంగా సత్కరించారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్..

- ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు

మంచిర్యాల కలెక్టరేట్/మంచిర్యాలక్రైం, మార్చి31 (ఆంధ్రజ్యోతి) మత సామరస్యానికి, శాంతికి, ఐక్యతకు ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పేర్కొ న్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మసీదుల్లో మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని హిందూ, ముస్లింలు అందరూ కలిసి మెలిసి ప్రాంతాలను అభివృద్ధిపథంలో నడపించేందుకు ముంద డుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

- రంజాన్ మాసం సందర్భంగా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేయడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వరావు పేర్కొన్నారు. సోమవారం రంజాన్‌ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పురాణ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులకు మిఠాయిలు తినిపించారు. మైనార్టీ సంఘం నాయకులు అబీద్, మత పెద్ద ఇక్రముల్ హక్, ఎండీ షకీల్, సోహెల్‌ఖాన్, తాజోద్దీన్, పాల్గొన్నారు.

నస్పూర్ : పట్టణంలో సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలు ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. సీసీ సీ సుందరయ్య కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీలోని ఈద్గాల వద్ద ఉదయం నమా జ్ చేసి రంజాన్ పండగ శుభాకాంక్షలను ఒక్కరినొకరు తెలియజేసుకున్నారు. వివిధ రాజకీయ పార్టీ నేతలు ముస్లింలకు శుభా కాంక్షలు చెప్పారు.



ముస్లిం పెద్దలతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు




నస్పూర్‌లోని సీసీసీ ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ముస్లింలు

అధ్వానంగా రహదారులు...

- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- అవస్థల్లో మండల ప్రజలు

తాండూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : తాండూర్ మండలంలోని రేచిని గ్రామపంచాయతీ బారేపల్లి నుంచి అన్నారానికి వెళ్లే రహదారి తారు లేచి కంకర తేలి గుంతల మయంగా మారింది. ప్రయాణం చేయాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే ఎక్కడ పడిపోతామేమోనని భయపడుతున్నారు. రాత్రివేళల్లో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి కింద పడుతున్నాయి. అచ్చలాపూర్ గ్రా మం నుంచి చాకెపల్లి వరకు రోడ్డు గుంతల మయంగా కంకరతేలి ఉండంతో వాహనదారులు ఇటు వైపు వెళ్లా లంటేనే భయపడుతున్నారు. ఈ రహదారి బెల్లం పల్లికి అతి సమీపంలో ఉండంతో నిత్యం వాహనదారులతో రద్దీగా ఉంటుంది. రోడ్డు గుంతలు తేలి ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే బోయపల్లి నుంచి కాసిపేటకు వెళ్లే దారికి డివైడర్ రోడ్డుకు అనుమతి లేకుండానే రోడ్డు వేశారు. డివైడర్ నిర్మాణం కోసం ఉంచిన ఖాళీ స్థలంలో మట్టి పోయడం వల్ల తరుచూ వాహనాలు అందులో నుంచి వెళ్లి ప్రమాదాలు జరుగుతున్నాయి. తాండూర్ మండల కేంద్రం నుంచి కస్తూర్బా పాఠశాల నుంచి, రేచిని రైల్వేస్టేషన్ నుంచి కాసిపేట వరకు వెళ్లే రోడ్డు సుమారు 2 కిలోమీటర్లు అధ్వానంగా మారింది. ఈ రహదారి గుండా రేచిని రైల్వేస్టేషన్‌కు, తిర్యాణి, భీమిని, తాండూర్ మండలాలకు నిత్యం ప్రయాణం చేస్తుంటా రు. అధ్వానంగా మారిన రోడ్డుతో ప్రయాణీకులు ఇబ్బం దులు పడుతున్నారు. అలాగే తాండూర్ మండల కేం ద్రం నుంచి భీమిని మండలం వెళ్లే మధ్యలో ఉన్న గో పాల్‌నగర్ గ్రామ శివారులో ఉన్న లో లెవెల్ కాజ్‌వే తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో కాజ్ వేపై నుంచి నీరు పారుతుండడంతో రాకపోకలు నిలిచి పోతున్నాయి. అచ్చలాపూర్‌గ్రామం చంద్రవెల్లి వరకు 5 కిలోమీటర్ల మేర రూ. 4.80 కోట్ల అంచనాతో గత సంవత్సరం జనవరిలో అచ్చలాపూర్ గ్రామంలో శంకు స్థాపన చేశారు. సదరు కాంట్రాక్టర్ చంద్రవెల్లి నుంచి అటవీ శాఖ హద్దు వరకు మెటల్ వేయడం జరిగింది. సుమారు రెండు కిలోమీటర్ల అటవీ ప్రాంతం ఉండడం ద్వారా అటవీ శాఖ అధికారులు రోడ్డుకు అనుమతులు ఇవ్వకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను నిలిపి వేశారు. సదరు కాంట్రాక్టర్ సర్వే చేయించి అనుమతుల కోసం జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించారు. అయినా అనుమతులు రాకపోవడంతో పనులు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లను బాగు చేయాలని, నూతన రోడ్లను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



కస్తూర్బా పాఠశాల రేచిని రైల్వేస్టేషన్ మధ్యలో ఉన్న లోలెవెల్ కాజ్‌వే



అన్నారం గ్రామం మధ్యలో అధ్వానంగా ఉన్న రోడ్డు

బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి

- బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వర్‌రావు



ఢిల్లీకి బయలు దేరిన బీసీ సంఘం నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి31 (ఆంధ్రజ్యోతి): బీసీల రిజర్వేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42శాతం రిజర్వేషన్‌ను కేంద్రం స త్వరమే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వరావు పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాలలో సభ నిర్వహించి అనంతరం రైలులో ఢిల్లీకి బయలు దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చలోహాలో బీసీచలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టామని మూడు రోజుల పాటు ధర్నా చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 42శాతం బీసీ రిజర్వేషన్ తీర్మాణం చేయడం హర్షనీయమని కేంద్రం కూడ దేశవ్యాప్తంగా బీసీ గణన చేపట్టాలని, రాష్ట్రంలో బీసీ 42శాతం రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన పోరు గర్జనకు సంబంధించి బీసీలందరూ ఏకతాటిపై రావడం ఐక్యంగా పోరాడి రిజర్వేషన్ సాధించుకో వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజన్న యాదవ్, రాజ్‌కిరణ్, సాయిక్రిష్ణ, వెంకటేశ్, వేణుగోపాల్, రాయబారపు కిరణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



వైద్య పరీక్షలు చేసుకుంటున్నఎమ్మెల్యే వెంకటస్వామి

మందమర్రిటౌన్, మార్చి31 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజారోగ్యానికి తమ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పని చేస్తుందని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో వన్‌మెడ్ హబ్ ఎమ్మెల్యే సంయుక్తంగా చేపట్టిన మొబైల్ మెడికల్ క్యాంప్‌ను ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రోజు రోజుకూ పెరుగిపోతున్న యాంత్రీకరణతో ప్రజల జీవన శైలిలో మార్పు వచ్చిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వారికే మంచిదని పేర్కొన్నారు. తాను వైద్యునిగా ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి ఉంటుందని అందుకే ఇలాంటి పరీక్షలు చేసుకోవాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆయన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వెద్య సిబ్బందితోపాటు మున్సిపల్ కమిషనర్ రాజలింగు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీరామ పట్టాభిషేకం



శ్రీరామ పట్టాభిషేకంలో కళాకారులు

చెన్నూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాచన్‌పల్లి గ్రామంలో ప్రదర్శిస్తున్న చిరుతల రామాయణం సోమవారంతో ముగిసింది. రావణాసురుడు సీతమ్మను లంకకు అపహ రించుకు పోవడంతో శ్రీరామ లక్ష్మణులు ఇంద్రజిత్ వేసిన బాణానికి లక్ష్మణుడు మూర్ఛపోగా ఆంజనేయుడు సంజీవిని తీసుకువచ్చి లక్ష్మణున్ని మూర్ఛ నుంచి లేచేలా చేయడం, శ్రీరాముడు రావణాసురున్ని సంహరించి సీతను చెరవిడిపించడం సన్నివేశాలను కళాకారులు ప్రదర్శించారు. శ్రీరాములు సీతాదేవి అయోధ్యకు తరలివెళ్లగా అక్కడ రాముని పట్టాభిషేకం నిర్వహించే సన్నివేశాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. మహిళలు మంగళహా రతులతో వచ్చి శ్రీరామ పట్టాభిషేకాన్ని తిలకించారు.